క్లుప్తంగా

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

వెల్దుర్తి(తూప్రాన్): అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల పాలైన ఎంతోమంది బడుగు, బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దామరంచ గ్రామానికి చెందిన తలకొక్కుల యాదగిరి గుండె సంబంధ వ్యాధితో బాధపడుతుండగా సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఆయనకు రూ.1లక్ష ఎల్‌ఓసీ మంజూరు కాగా మంగళవారం బాధితుడికి ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని తన క్యాంప్ ఆఫీస్‌లో అందజేశాడు.

భవన నిర్మాణానికి భూమి పూజ



బోరు వేయిస్తున్న దృశ్యం

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి, అక్కడ బోరు ఏర్పాటుకు మంగళవారం పీఏసీఎస్ వైస్ చైర్మన్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు రాధాకిషన్ పూజ చేసి, బోరు బావి తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసి నిధులతో సంఘం భవనం నిర్మిస్తున్నామని, నూతనంగా నిర్మించే భవనం దగ్గర సంఘం ద్వారా బోరు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, సంఘం ప్రధాన కార్యదర్శి రాజు, మల్లేశం, హన్మంతు, శివరాజు, బాలు, శ్రీను, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల అందజేత



విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మెదక్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్న సంధ్యారాణి రవి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పైతర గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 160 మంది విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. సంధ్యారాణి కూతురు భానుశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలను పాఠశాల విద్యార్థుల మధ్య నిర్వహించారు. సర్పంచ్ సంతోష, విద్యా కమిటీ చైర్మన్ నర్సింలు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రఘురాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ పంచాయతీల నిధుల మళ్లింపు సరికాదు’



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: సర్పంచ్‌ల మనోభావాలను రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతీస్తుందని రాష్ట్ర పీసీసీ మాజీ కార్యదర్శి ఆంజనేయులుగౌడ్ ఆరోపించారు. పార్టీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక చౌరస్తాలో పార్టీ నాయకులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల ఖాతాలో జమ అయిన నిధులను ఒక గంటలోనే దారి మళ్లించి, సర్పంచ్‌ల అధికారాలను దెబ్బతీసి నిరంకుశపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. సర్పంచ్‌లకు అండగా కాంగ్రెస్ ఉంటుందని ఆంజేయులుగౌడ్ వివరిస్తూ స్థానిక సంస్థల అధికారాలు, నిధులు వచ్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో ఆంజనేయులుగౌడ్, పార్టీ నాయకులు మల్లేశ్, అంజనేయులుగౌడ్, రిజ్వాన్, అశోక్‌గౌడ్, భరత్‌గౌడ్, రవిగౌడ్, రషీద్, శ్రీశైలంయాదవ్, దశరథ్‌గౌడ్, శేకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి సస్పెండ్

మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామూల్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ మంగళవారం కలెక్టర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్యామూల్‌రెడ్డి కాళ్లకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉన్న సమయంలో అక్రమంగా నిర్మించిన ఓ గోదాంకు నియమాలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడంపై ఆరోపణలు రావడంతో అధికారులు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం ఆరోపణలు రుజువు కావడంతో ఈ మేరకు కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రేవంత్‌రెడ్డి అరెస్ట్‌కు నిరసనగా రాస్తారోకో

చేగుంట(తూప్రాన్): రేవంత్‌రెడ్డి అరెస్ట్‌ను నిరసిస్తూ మండల కేంద్రం నార్సింగిలో మంగళవారం జాతీయ రహదారిపై రస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్ మాట్లాడుతూ.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగడంతో పోలీసులు రస్తారోకో విరమింపజేశారు.

సావిత్రీబాయి మార్గం అనుసరణీయం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో, పాఠశాలల్లో ఉపాధ్యాయులు, నాయకులు ఆమె చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సావిత్రీబాయి విద్య, సామాజిక హక్కుల కోసం చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు.



చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్ళకల్‌లో..



రామాయంపేటలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసిన నాయకులు



పెద్దశంకరంపేట(మెదక్): పేటలో..



నిజాంపేట (మెదక్): మండల కేంద్రంలో..



టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో..

‘పని చేయని నాయకులకు మాట్లాడే అర్హత లేదు’

చేగుంట(తూప్రాన్): పార్టీ కోసం ఒక్క రోజు పనిచేయని నాయకులకు బీజేపీ గురించి మాట్లాడే అర్హత లేదని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతా సంతోష్ అన్నారు. చేగుంటలో బీజేపీ దుబ్బాక నియోజకవర్గ కన్వీనర్ చారి కోకన్వీనర్ గోవింద్ స్థానిక నాయకులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీలో సీనియర్లు జూనియర్లు అనే తేడా ఉండదని ఇటీవల అసమ్మతి పేరుతో మాట్లాడిన నియోజకవర్గ నాయకులు 2014 నుంచి బీజేపీ కోసం ఏం చేశారని ప్రశ్నించారు. అసమ్మతిని ప్రచారం చేసే నాయకులు తరుచూ బీఆర్‌ఎస్ మంత్రులు, ఎంపీల వద్దకు వెళ్తున్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. సరైన సమయంలో అధిష్టానికి అసమ్మతి డ్రామా చేస్తున్న నాయకుల వివరాలను అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు భూపాల్, మాజీ సర్పంచ్‌లు బాల్‌చందర్, రఘువీర్‌రావు, మాజీ ఎంపీపీ కర్ణ పాండు, సాయి, సంతోశ్‌రెడ్డితో పాటు పలు గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అభివృద్ధి పనుల పరిశీలన

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామవాసి, సీఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శి సింగాయిపల్లి నర్సింగరావు కృషితో పాఠశాల అభివృద్ధికి మంజూరైన నిధులతో చేస్తున్న పనులను మంగళవారం అధికారులు పరిశీలించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ కరీంనగర్ సింగరేణి యాజమాన్యం నుంచి చిన్నగొట్టిముక్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి రూ. 2 కోట్ల 28 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణం, వివిధ క్రీడా మైదానాలు నిర్మించేందుకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అందుకు సంబంధించి పనులను మంగళవారం సింగరేణి అధికారి శ్రీరాములు, డీఈఓ రమేశ్, డీఈ రాధిక పరిశీలించారు. సీఆర్‌ఎస్ ద్వారా వచ్చిన నిధులతో పాఠశాలలో పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పన జరగనుందని డీఈఓ రమేశ్ అన్నారు. నిర్దేశించిన ప్రకారం ప్రనులు పూర్తి చేశామని చెప్పారు. శివ్వంపేట ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిధుల కొరకు జిల్లా కలెక్టర్ గారికి పంపించినట్లు ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు ఇందుమతి, రమేశ్ ఉన్నారు.



చిన్నగొట్టిముక్ల పాఠశాలలోని పనులను పరిశీలిస్తున్న అధికారులు

సంక్షిప్త వార్తలు

◆ **ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా అనీల్ రెడ్డి**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ప్రాథమిక కేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా అనీల్‌రెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చిన తాను ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తానని తెలిపారు.

◆ **బీజేపీ నుంచి ఇద్దరి సస్పెండ్**

రామాయంపేట(మెదక్): బీజేపీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలైన కమ్మరి రాంచంద్రం, శీలం అవినాష్‌రెడ్డి కొంతకాలంగా పార్టీకి చెడ్డ పేరు వచ్చేలా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఇద్దరిని పార్టీ నుంచి తొలగించినట్లు శంకర్‌గౌడ్ పేర్కొన్నారు.

◆ **మంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది**

చేగుంట(తూప్రాన్): మంత్రి నిరంజన్‌రెడ్డిని మార్కెట్ కమిటీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది యూనియన్ తరఫున మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఔట్‌సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు అన్నారు. హైదరాబాద్‌లో మంత్రి నిరంజన్‌రెడ్డితో పాటు డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ కార్యాలయంలో కమిషనర్ లక్ష్మీబాయిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. మంత్రి కమిషనర్‌ను కలిసిన వారిలో సలీం, మల్లేశం, సత్యం, రాంబాబు, స్వామి తదితరులు ఉన్నారు.

◆ **పేట మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ సాయిసింధు**

చిన్నశంకరంపేట(మెదక్): మండల మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ సాయి సింధు నియామకమయ్యారు. మంగళవారం మండల కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన డాక్టర్ శ్రావణి ఉన్నత విద్యభ్యాసం కోసం సెలవులపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తానని తెలిపారు.

◆ **బగలాముఖీ బాలాలయంలో విశేష పూజలు**

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో బగలాముఖీ బాలాలయంలో మంగళవారం రాత్రి విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుడు, బగలాముఖీ ఉపసాకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

◆ **రైలుకింద పడి వ్యక్తి మృతి**

రామాయంపేట(మెదక్): మండలంలోని అక్కన్నపేట రైల్వేస్టేషన్ పరిధిలో మంగళవారం గుర్తుతెలియని 45 ఏళ్ల వ్యక్తి రైలుకింద పడి మృతిచెందిఉన్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి కుడి చేయిపై శ్రీ అనే పద, ఎడమ చేయిపై అమ్మ అని పచ్చబొట్టు, చాతీపై కుడివైపు నాన్న, దుర్గమ్మ అనే పేర్లు పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

◆ **రామాయంపేటలో కాంగ్రెస్ నాయకులు అరెస్ట్**



రామాయంపేట(మెదక్): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అరెస్ట్‌కు నిరసనగా మంగళవారం రామాయంపేటలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడానికి యత్నించిన ఆరుగురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యాంరెడ్డి, ఎంపీటీసీ నాగులు, మండల ఉపాధ్యక్షుడు కిషన్, కార్యదర్శి వెంకట్‌ను అదుపులోకి తీసుకొని, అనంతరం పోలీసులు విడుదల చేశారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ ప్రధాన రహదారిపై మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ధర్నా చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సన్మానం



పోచమ్మల అశ్వినిని సన్మానిస్తున్న శ్రీనివాసగౌడ్, కృష్ణమోహన్

రామాయంపేట(మెదక్): సావిత్రీబాయి పూలే సంఘం జిల్లా అధ్యక్షురాలు పోచమ్మల అశ్వినిని మంగళవారం హైదరాబాద్‌లో బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ సన్మానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ఈమేరకు అశ్వినిని సన్మానించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు అందిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట(మెదక్): పేటకు చెందిన రామాలయం అర్చకుడు గుడి కృష్ణాచారి జ్ఞాపకార్థం వారి కుమారులు హైదరాబాద్‌లో నిరాజేంద్రనగర్ శృంగేరి వేద పాఠశాల విద్యార్థులకు దుప్పట్లను అందజేశారు. సోమవారం పాఠశాలలో 70 మంది విద్యార్థులకు దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖర్, గుడి సంతోష్‌కుమార్, వరలక్ష్మి, సరిత, కిరణ్మయి, శ్రీజ, శ్రీనాథ్, శ్రీనందన్, శ్రీచరణ్, సాయి రుత్విక్, భవేష్, వేద పండితులు సతీష్ శర్మ, సాయినాథ్‌శర్మ తదితరులున్నారు.

మైనార్టీలకు రుణాలు

నర్సాపూర్: మైనార్టీలకు మైనార్టీలకు మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. మైనార్టీలకు రెండు రకాలుగా రుణాలు ఇవ్వనున్నారని చెప్పారు. రుణాలు కావాల్సిన వ్యక్తులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు కాపీని తమ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ కోరారు.

అయ్యప్ప దర్శనానికి తరలిన స్వాములు



శబరిమలై బయలు దేరిన చేగుంట అయ్యప్ప స్వాములు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటకు చెందిన అయ్యప్ప స్వాములు మంగళవారం అయ్యప్ప దర్శనానికి ఇరుముడితో బయలు దేరారు. ఇరుముడిని వేసుకున్న 22 మంది భక్త బృందం చేగుంట నుంచి శబరిమరి బయలు దేరారని గురుస్వామి రామచంద్రం తెలిపారు. స్వాములకు సాయంగా మురళి, సతీష్, సంతోష్, దుర్గాప్రసాద్, సాయి శబరిమలై వెళ్లిన వారిలో ఉన్నారు.

జిల్లా టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

నర్సాపూర్: మండలం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షలో 70 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు మండల ఫోరం అధ్యక్షుడు వీరేశం తెలిపారు. తెలుగు మీడియం వందన, నందిని, ఇంగ్లీష్ మీడియంలో రెడ్డిపల్లి పాఠశాలకు చెందిన శరణ్య, నర్సాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన హుమెరాఫాతిమా, భార్గవి ప్రతిభ చూపినట్లు తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ఆరుగురు విద్యార్థులు ప్రతిభ చూపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 80మంది విద్యార్థులు టెస్ట్‌లో పాల్గొనగా, ఇంగ్లీష్ మీడియంలో సిరిచందన, బ్లెస్సీ, ఆశీర్వాదం, తెలుగు మీడియంలో వందన, స్వప్నకుమారి, సుమిత్ర ఎంపికయ్యారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో ఫణీంద్ర, భవాని, ప్రణీత్‌గౌడ్, తెలుగు మీడియంలో కొంగోడ్ ఉన్నత పాఠశాలకు చెందిన రవితేజ, పోతంశెట్టిపల్లికి చెందిన అశ్విని, మాధురి ప్రతిభ చూపినట్లు ఫోరం బాధ్యులు స్వరూప, రఫీక్ తెలిపారు.

చేగుంట(తూప్రాన్): మండలంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులోఇంగ్లీష్ మీడియం నుంచి జాహ్నవి, శ్రీకర్, పూజిత, తెలుగు మీడియంలో నవనీత, రుష్టబేగం, తహరీన్, మాసాయిపేట మండలంలో తెలుగు మీడియంలో రఘు, అశోక్, సందీప్, ఇంగ్లీష్ మీడియంలో నాగరాజ, గాయత్రి, భాస్కర్ ప్రతిభ చూపినట్లు సోషల్ ఫోరం చేగుంట మాసాయిపేట మండల కన్వీనర్లు తెలిపారు.



శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థినికి ప్రశంస పత్రం అందిస్తున్న టీచర్లు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో 42 మంది విద్యార్థులు హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండలం నుంచి ఇంగ్లీష్ మీడియంలో వైష్ణవి, శ్వేత, తెలుగు మీడియంలో నాగరాజు, నిరంజన్ ప్రతిభ చూపారు.

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ మండలంలో నిర్వహించి పరీక్షలో ఇంగ్లీష్ మీడియంలో సమీర్‌మాలిక్, తెలుగు మీడియంలో హరిణి ప్రతిభ చూపారు.

తూప్రాన్: తూప్రాన్ మండలంలో నిర్వహించిన పరీక్షలో ఇంగ్లీష్ మీడియంలో విద్యాచరణ్, కార్తికేయ, యస్.రోహిత్, తెలుగు మీడియంలో నీరజాక్షి, శిరీష, చందన ప్రతిభ కనబరిచారు.

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండలంలో నిర్వహించిన పరీక్షలో ఆదర్శ పాఠశాలకు చెందిన గజేంద్రుల సూర్య వర్ధన్, ఎస్.వి సాత్విక్, పి.మహేశ్వరి ఇంగ్లీష్ మీడియంలో ప్రతిభ కనబరిచారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

మెదక్‌జోన్: సర్పంచ్‌ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం కాజేస్తుందని కాంగ్రెస్ నేతలు మంగళవారం మెదక్‌లో ఆందోళనలు చేపట్టారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణంలోని రాందాస్ చౌరస్తా కాంగ్రెస్ నేతలు కేసీఆర్ దిష్టిబొమ్మకు నిప్పుపెట్టి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు షేక్ సల్మాన్, నవీన్ చౌదరి, నరేశ్, భిక్షపతి, ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ విషయం తెలుసుకున్న పోలీస్‌లు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పాపన్నపేట(మెదక్): సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని పాపన్నపేటలో పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోవింద్ నాయక్, ఎంపీటీసీలు, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెదక్‌జోన్: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లింగంగౌడ్ కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల ఉపాధ్యక్షుడు మారుతి, జిల్లా కార్యదర్శి మహేందర్, మధుసూదన్ రెడ్డి, నారాగౌడ్, నరేందర్, వెంకట్, రాజయ్య, రాజు, మహేశ్, భూమయ్య, నర్సింలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గాయత్రి యజ్ఞం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటలోని శ్రీ గురు మాధవానంద సరస్వతీ స్వామి ఆశ్రమంలో రెండు రోజుల నుంచి నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం, ఆశ్రమ పీఠాధిపతి శ్రీ గురు మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో అక్షర లక్షల శ్రీ గాయత్రీ మహా మంత్ర పునఃచరణ యజ్ఞం కొనసాగుతూ వస్తోంది. యజ్ఞంలో భాగంగా రెండో రోజు మంగళవారం రుత్విక్, ఆవాహనం, మాధవానంద స్వామికి పాదపూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మూడో రోజైన బుధవారం పూర్ణాహుతి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. చివరి రోజు జరిగే పూర్ణాహుతి కార్యక్రమానికి భక్తులు హాజరై గాయత్రీ మాత ఆశీస్సులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు హరిప్రసాద్ శర్మ, హరికృష్ణ శర్మ, మాణిక్య శర్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమంలో నిర్వహిస్తున్న గాయత్రీ యజ్ఞం

కేలండర్‌ల ఆవిష్కరణ

మెదక్ మున్సిపాలిటీ: టీపీటీఎఫ్ కేలండర్ డైరీని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీపీటీఎఫ్(తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్)మెదక్ జిల్లా కేలండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యాక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.సంగయ్య, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రామ్‌రెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ల హీరాలాల్, రాజేంద్ర ప్రసాద్, సత్యనారాయణ, పద్మ, సంగీత, జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు యాదగిరి గోపాల్, రామ్ చంద్రరెడ్డి, మొయిజొద్దీన్, జిల్లా కార్యదర్శులు భాగ్యలక్ష్మి, శివశంకర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నర్సాపూర్: తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ కేలండర్‌ను మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన గృహంలో ఆవిష్కరించారు. సేవా సంఘ్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొనాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వాన పత్రం సేవా సంఘం ప్రతినిధులు అందజేశారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): టీపీటీఎఫ్ 2023 కేలండర్‌ను ఆవిష్కరించామని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు రతన్, ప్రధాన కార్యదర్శి భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని గౌతాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం శ్రీధర్ రెడ్డి కేలండర్ ఆవిష్కరించారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్ తపస్ ఉపాధ్యాయ సంఘం కేలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటలక్ష్మి, తపస్ రాష్ట్ర నాయకులు రమేశ్, రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సంఘం నాయకులు మాధవి, వెంకటేశ్, సుధాకర్, రేఖ, భవానీ, శారద, పద్మజ, మాధవి, శంకర్‌సింగ్, సుమతి, యాదగిరి, శృతి తదితరులు పాల్గొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ: టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి


పాపన్నపేట(మెదక్): టీఎస్పీఆర్టీయూ యూనియన్ కేలండర్ మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ చందన ప్రశాంత్రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో టీపీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం 2023 కేలండర్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ఆత్మకమిటీ డైరెక్టర్ భిక్షపతి, రాష్ట్ర పీఆర్టీయూ అసోషియేట్ అధ్యక్షుడు దయానంద్‌రెడ్డి, నాయకులున్నారు.

పాపన్నపేట(మెదక్): జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం కేలండర్‌ను అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీపీఓ రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఈట్య నాయక్, ప్రధాన కార్యదర్శి మొహ్మద్ నయీమ్, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి రాములు, ఉపాధ్యక్షుడు రాణి, నవీన్కుమార్, శంకర్ గౌడ్, సత్యనారాయణ, నాగేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని గుల్పార్తి పెద్దమ్మ గుడి వద్ద మంగళవారం నిర్వహించిన హనుమాన్‌కు పూజలు నిర్వహించారు. ఇందులో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి లాలాగౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు నాగరాజు, సర్పంచ్‌లు సుభాశ్, మల్లేశం, బీఆర్‌ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, మల్యాల కిషన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



రామాయంపేటలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న హనుమాన్ భక్తులు